ఈ. ఈ క్రింది వానిలో సరైన జవాబును బ్రాకెట్లలో సూచించండి 10x1/2=5 మార్కులు

(14)  ఈ గుర్తు మాన చిత్రంలో దేనిని సూచిస్తుంది. [ ]

ఎ. రైలు మార్గం బి. రోడ్డు మార్గం సి. జలరవాణా మార్గం డి. తారురోడ్డు

(15) భూమి ప్రతిదినం ఏ దిక్కు నుండి ఏ దిక్కుకు భ్రమణం చేస్తోంది [ ]

ఎ.దక్షిణం నుంచి ఉత్తరానికి బి. పడమర నుంచి తూర్పుకు

సి. తూర్పు నుంచి పడమరకు సి. ఉత్తరం నుంచి దక్షిణానికి

(16) ఎన్ని సంవత్సరాల క్రితం ఆదిమానవులు పశుపోషణ చేపట్టినారు [ ]

ఎ. 15,000 బి. 12,000సం॥ సి. 10,000 సం॥ డి. 5000సం॥

(17) ఈ క్రిందివానిలో డెల్టా ఆకారం ఏది ? [ ]

ఎ.  బి.  సి.  డి. 

(18) ఈ నేలలకు తేమను నిలుపుకొనే సామర్థ్యం తక్కువ [ ]

ఎ. ఒండ్రు బి.ఇసుక సి. మెట్ట డి.నల్లరేగడి

(19) ----------- ప్రాజెక్టు వీరి జీవనాన్ని దెబ్బతీస్తుంది ? [ ]

ఎ. నాగార్జునసాగర్ బి. శ్రీశైలం సి. దుమ్ముగూడెం డి. పోలవరం

(20) కనీస మద్దతు ధర --------- ప్రకటిస్తుంది [ ]

ఎ. ప్రభుత్వం బి. రైతుసంఘం సి. పంచాయతీ డి. ఏదీ కాదు

(21) గోండులలో గ్రామపెద్ద పదవి ఇలా వస్తుంది [ ]

ఎ. ఎన్నికద్వారా బి. సంపదద్వారా సి.వారసత్వంద్వారా డి. చదువుద్వారా

(22) మౌర్యులలో గొప్ప చక్రవర్తి [ ]

ఎ. చంద్రగుప్త మౌర్యుడు బి. బింబిసారుడు సి. అశోకుడు డి. బృహద్రదుడు

(23) కజిపల్లి -----------జిల్లాలో ఉంది [ ]

ఎ. కరీంనగర్ బి. మహబూబ్‌నగర్ సి. ఖమ్మం డి. వంరగల్

**11. ఇచ్చిన అంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించండి**

(24) చిన్న రైతులు పంటకోత సమయాలలో కూలీలుగా మారుతున్నారు. ఎందువల్ల? వ్యవసాయం ద్వారా తమ కుటుంబ అవసరాలను చిన్న రైతులు ఎలా తీర్చుకోగలుగుతున్నారు?

లేదా

ప్రతి ఒక్కరు తాము కష్టపడి సంపాదించిన దానిలో కొంత పన్ను చెల్లించాల్సి వస్తే అది వాళ్ళ జీవితాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతుంది ?

**111. సమాచార నైపుణ్యం** 15 మార్కులు

25. ఉత్తరభారతదేశ విశాల మైదానాన్ని గంగా, సింధూ మైదానం అని పిలుస్తారు. హిమాలయాలకు, ద్వీపకల్ప పీఠభూమికి మధ్య గంగా యమునలు ప్రవహిస్తాయి. గోదావరి, కృష్ణా మైదానాల లాగానే గంగలోయ అధిక వర్షపాతం, హిమాలయాల నుంచి ప్రవహించే అతిపెద్ద నదులు తెచ్చే ఒండ్రుతో సారవంతంగా ఉంటుంది. ఆ నదులలో నీళ్ళు సంవత్సరం పొడవునా ప్రవహిస్తాయి.

మొదట్లో వివిధ తెగలు ఈ మైదానంలోని అనుకూల ప్రాంతాలలో వ్యవసాయం చేస్తూ స్థిరపడ్డాయి. వీరిని సంస్కృతంలో 'జన' అనీ, వారు స్థిరపడిన ప్రాంతాన్ని 'జనపదం' అని పిలుస్తారు.

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

ప్రజలు 2700 సంవత్సరాల క్రితం ఈ నదుల వెంట స్థిరపడడం మొదలు పెట్టారు. లోహ పనిముట్లతో

(1) గంగా-సింధు మైదానం అని దేనిని పిలుస్తారు ?

(2) గంగయమునలు ఎక్కడ ప్రవహిస్తున్నాయి ?

(3) జన అనేది ఏ భాషా పదం ?

(4) జనపదం అంటే ఏమిటి ?

(5) మహాజనపదాలు అని వేటిని పిలిచేవారు ?

26. గౌరి, ఇంద్ర, రైతు బజారులో రాంగోపాల్ మధ్య గల భేదాలను క్రింది అంశాలలో గుర్తించండి

| | గౌరి | ఇంద్ర | రైతు బజారులో రాంగోపాల్ |
|---|---|---|---|
| వ్యాపారం చేయడానికి డబ్బు ఎలా పొందుతారు | | | |
| వస్తువులను ఎక్కడ అమ్ముతున్నారు | | | |
| ధరలు ఏ విధంగా నిర్ణయిస్తారు | | | |

**IV. సమకాలీన అంశాలపై ప్రతిస్పందన** (10 మార్కులు)

27) జాతీయ క్రీడల పోటీలు భిన్నత్వంలో ఏకత్వం పెంపొందిస్తాయని ఎట్లా చెప్పగలవు?

లేదా

స్వయం సహాయక బృందాల ద్వారా మహిళలు ఏ విధంగా లాభంపొందుతారని మీరు భావిస్తున్నారు?

**V. పట నైపుణ్యాలు** (15 మార్కులు)



గంగాలోయలో వెలసిన మహాజనపదాలకు వాటి పట్టణాలకు సంబంధించిన పట్టికను పూర్తి చేయుము

| మహాజనపదం | నగరం |
|---|---|
| | |

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!

29. ఆంధ్రప్రదేశ్ మ్యాప్‌లో దిగువ వాటిని గుర్తించండి 5x1=5 మార్కులు



ఎ. విజయవాడ బి. వై.యస్.ఆర్. కడప సి. కృష్ణానది డి. శ్రీకాకుళం ఇ. తిరుపతి

**VI. ప్రశంస** 10 మార్కులు

30. ఆదిమానవుల సమజీవనాన్ని ప్రశంసించండి?

లేదా

భూగర్భజలాలు తగ్గిపోవడం ఒక సమస్యగా ఎందుకు భావిస్తున్నారు ?

This PDF was created using Adolix PDF Converter PRO Demo . Register to remove this watermark!